ప్రతిగ్రామానికి నీరందించడమే లక్ష్యం

- మంత్రి జూపల్లి కృష్ణారావు

గోపాల్‌దిన్నె పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి

వీపనగండ్ల, మార్చి 8 : ప్రతిగ్రామానికి అనుసంధానం చేసి రోడ్డు నిర్మించడంతో పాటు తాగునీరు సాగునీరందించడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం మండలంలోని గోవర్ధనగిరి, రంగవరం, గోపాల్‌దిన్నె, సంగినేనిపల్లి గ్రామాల్లో మంత్రి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. గోవర్ధనగిరి నుంచి నాగసానిపల్లె వరకు రూ.1.70కోట్లతో బీటీ నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. సంగినేనిపల్లిలో రూ.20లక్షలతో సీసీ నిర్మాణ పనులతో పాటు రూ.5లక్షలతో ఉన్నత పాఠశాలలో కంపౌండ్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. గోపాల్‌దిన్నె గ్రామ సమస్యల కోసం సీపీఎం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షను సందర్శించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గంధాలయ సంస్థ జిల్లా చైర్మన్ గోవర్ధన్‌సాగర్, జిల్లా పర్యాటక శాఖ అధికారి నరసింహ, పంచాయతీ రాజ్ డీఈ అశోక్, ఏఈఈ విజయ్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

బాలరాజును పరామర్శిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

గోపాల్ పేట, మార్చి 8 : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాలరాజు తల్లి బాలమ్మ (70) మృతి చెందగా, శనివారం మృతురాలు కుటుంబాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పరామర్శించారు. బాలమ్మ మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు తిరుపతి యాదవ్, గ్రామాధ్యక్షుడు మణ్యెం నాయక్, గ్రామాధ్యక్షుడు రాజేశ్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, నాయకులు గోపాల్, భాస్కర్, సుధాకర్, రామస్వామి, శ్రీనివాసులు, బాలరాజు, వెంకటయ్య, శేఖర్, వెంకటేశ్, నాగేంద్రం ఉన్నారు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన కండక్టర్ కృష్ణయ్య కూతురు ప్రధానం కార్యక్రమానికి శనివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై అమ్మాయిని ఆశీర్వదించారు. ఆయన వెంట రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు అడ్డాకుల తిరుపతి యాదవ్, గ్రామ అధ్యక్షుడు మణ్యెంనాయక్, బీఆర్ఎస్ మండల మహిళా కమిటీ ఉపాధ్యక్షురాలు కర్రోళ్ల స్వప్న, గ్రామాధ్యక్షుడు గుండ్రాతి రాజేశ్‌గౌడ్, మాజీవైస్ ఎంపీపీ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, నాయకులు మతీన్, భాస్కర్, రామస్వామి, గోపాల్, ఓంకార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

డబుల్‌బెడ్రూం నివాసం వద్ద ప్రజలతో సమస్యలు తెలుసుకుంటున్న జాన్‌వెస్లీ

వనపర్తి, మార్చి 8 (నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్ ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. అలాగే ఆయా కాలనీల్లోని సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ పరిష్కరించాలని జాన్ వెస్లీ పేర్కొన్నారు. శనివారం సీపీఎం వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాన్‌వెస్లీ హాజరై పట్టణంలోని దళితవాడలతోపాటు గంగిరెడ్డుల కాలనీ, చిట్యాల డబుల్ బెడ్రూం ప్రాంతాలను తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో సీపీఎం ఆధ్వర్యంలో నెల రోజులపాటు సమస్యలపై సర్వే కొనసాగుతుందని జాన్ వెస్లీ చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని, 500కు సిలిండర్ అమలు కావడం లేదని, మహిళలకు రూ.2500లు, వృద్ధులకు రూ.4వేల ఫించన్లు ఎప్పుడు పంపిణీ చేస్తారని జాన్‌వెస్లీ ప్రశ్నించారు. పట్టణంలోని దళితవాడ ప్రజలకు శ్మశానవాటిక, విద్యుత్ లోవోల్టేజీ, మధ్యలో నిలిచిన కందక నిర్మాణాల ద్వారా ఇక్కడి ప్రజలు సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారని, వీటిని త్వరితగతిన పరిష్కారించాలన్నారు. అలాగే చిట్యాల సమీపంలోని డబుల్ బెడ్రూం ఇండ్ల వద్ద తాగునీరు, విద్యుత్ సౌకర్యం, వీధిలైట్లు, రోడ్ల వసతులేక అవస్థలు పడుతున్నారన్నారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రహారీని అనుసరించి 40 ఏళ్లుగా చిన్న వ్యాపారాలతో జీవనం చేస్తున్న వారిని తొలగించారని, వీరికి జీవన్నోపాధి దెబ్బతినకుండా అక్కడే స్వెట్టర్స్ వేసి ఉపాధి మార్గం చూయించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జబ్బార్, లక్ష్మి, రాజు, పర మేశ్వరా చారి, మదన్, బాలస్వామి, రాములు, సాయిలీల, కవిత, ఉమ, మద్దిలేటి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

డాక్యుమెంట్ పోయినవి

నేను సకినా బేగం భర్త మహమ్మద్ గౌస్ పాష, వయస్సు : 65 సంవత్సరములు. వృత్తి: గృహిణి, నివాసం ఇం.నెం.7-2-6/F, న్యూ ప్రేమ్‌నగర్, మహబూబ్‌నగర్ మండలం & జిల్లా, తెలంగాణ. న్యూ ప్రేమ్‌నగర్, మహబూబ్‌నగర్ మండలం & జిల్లా తెలంగాణ వద్ద గల సర్వే నం.171 లోని ఓపెన్ ప్లాట్ నం.39 యొక్క ఒరిజినల్ సేల్ డీడ్ నం.206/1991, తేది:29-01-1991 కి చెందిన డాక్యుమెంట్లను జిరాక్స్ కోసం నేను నా నివాసం నుండి రాజేంద్రనగర్, మహబూబ్‌నగర్‌కు తీసుకు వెళ్తుండగా 24-10-2024 న దారి మధ్యలో నా కవర్‌తో పాటు పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికితే దిగువ తెలిపిన చిరునామాలో ఇవ్వవలసినదిగా కోరుతున్నాము.
Cell:7013432649

PLOT FOR SALE
★300 Sq.Yards Plot having High-tension Power Line with East Face at Marlu, MBNR, Rs. 18L. 9700678568.
NT-09423

WANTED
★AVR ఇన్‌స్టెంట్ గులాబ్ జామున్ మిక్స్ మరియు సేమియా పాయసం మిక్స్ (2+1) డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు స్త్రీ & పు. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Ph: 9618154354.
NT-329867

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

సమాజంలో మహిళల పాత్ర అమూల్యమైనది

- వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, మార్చి 8 : సమాజంలో మహిళల పాత్ర అత్యంత అమూల్యమైనదని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పురాణ, చారిత్రక కాలంలో మహిళలు తమ సంతానాన్ని రాజనీతిజ్ఞులుగా, మహాయోధులుగా తీర్చిదిద్దినవి విధానాన్ని వివరించారు. అనంతరం 60 మందికి పైగా మహిళలను ఎస్పీ శాలువాలతో సన్మానించారు. అలాగే శ్రామిక మహిళల పోరాటంతోనే హక్కులు వచ్చాయని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు కళావతమ్మ, జిల్లా అధ్యక్షుడు కృష్ణవేణిలు అన్నారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ కళావతమ్మను సన్మానించారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి రమేశ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, పట్టణ కన్వీనర్ జయమ్మ, కోశాధికారులు భూమిక, కల్పన సంఘం ప్రతినిధులు తిరుపతయ్య, యాదగిరి, బ్రహ్మాచారి పాల్గొన్నారు.

గద్వాలలో..

గద్వాల, మార్చి 8 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని గట్టు మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకురాలు బాసు శ్యామల అన్నారు. శనివారం ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ నాయకుడు గంజిపేట రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని బాలికల వసతి గృహంలోని విద్యార్థినులతో కలిసి కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శేఖర్, తిరుమలేశ్, వీరేశ్‌గౌడ్, కామేశ్, మన్యం ఉరుకుందు, ప్రవీణ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

మహిళల హక్కులు కాపాడాలి

పాన్‌గల్, మార్చి 8 : మహిళలను గౌరవించినప్పుడే సమాజం మారుతుందని, మహిళల హక్కులు కాపాడేదుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని గ్రామ మహిళా సమాఖ్య అధ్యక్షుడు చిట్టెమ్మ, మాజీ సర్పంచ్ శాంతమ్మ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం తెల్లరాళ్లపల్లి తండాలో పలువురు మహిళలకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సమావేశంలో గ్రామ కార్యదర్శి కురుమన్న, గిరిజన సంఘం నాయకులు బాల్యానాయక్, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, గిరిజన మహిళలు పాల్గొన్నారు.

మల్దకల్‌లో..

మల్దకల్, మార్చి 8 : తెలంగాణ వ్యవసాయ వృత్తి దళుల యూనియన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని విఠలాపురంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీవీవీయూ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి లావణ్య ఆధ్వర్యంలో కూరగాయల విత్తనోత్పత్తి తోటలలో పనిచేస్తున్న కూలీలు లక్ష్మి, వెంకటమ్మ, పద్మ, సంపతి, కిరనమ్మలను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ నర్సింహులు, గ్రామ సంఘం లీడర్ మహేశ్వరి, ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

ఖిల్లాఘణపురంలో..

ఖిల్లా ఘణపురం, మార్చి 8 : ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య, మాజీ జెడ్పీటీసీ సామ్యనాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన మహిళా వైద్య సిబ్బందిని ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళా వైద్య సిబ్బందికి ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోపాల్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సత్యనారాయణ, సింగోటం, బాల్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, ప్రతాప్, ఆది శేఖరెడ్డి పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మహిళాలు

అలంపూర్ చౌరస్తాలో..

అలంపూర్ చౌరస్తా, మార్చి 8 : మండలంలోని ఉండవల్లిలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మొదట మహిళందరూ కలిసి కేక్‌కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఐద్వా కార్యదర్శి నర్మద, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు మదనమ్మ, అనసూయ, చిట్టెమ్మ, నాగేశ్వరి, అన్వేషిత, అంజలి, మేరీ, జ్యోతి, మౌనిక, చాంద్‌బీ పాల్గొన్నారు.

అయిజరూరల్‌లో..

అయిజ రూరల్, మార్చి 8 : మండలంలోని బింగిదొడ్డి గ్రామంలో మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో మహళాలను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చిన్న రాముడు, గోపాల కృష్ణ, పంచాయతీ కార్యదర్శి రాధా గోపాల్, ఏఎన్ఎం శ్యామల, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎర్రవల్లి చౌరస్తాలో..

ఎర్రవల్లి చౌరస్తా, మార్చి 8 : ఎర్రవల్లి చౌరస్తా మండలంలోని పదో పటాలంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ సాంబయ్య ఆధ్వర్యంలో మహిళలకు, సాయుధ చైతన్య స్కూల్ టీచర్స్‌కు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కమాండెంట్ జయరాజు, అసిస్టెంట్ కమాండెంట్ నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, ఆర్ఐలు వెంకటేశ్వర్లు, రాజారావు, రాజేశ్, శ్రీధర్, అధికారులు పాల్గొన్నారు.

వడ్డేపల్లిలో..

వడ్డేపల్లి, మార్చి 8 : మున్సిపాలిటీ కేంద్రమైన శాంతినగర్‌లో ఎంవీ ఫౌండేషన్ అనిమిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్త్రీలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, స్త్రీలకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని వాటిపై అవగాహన పెంచుకోవాలని పేర్కొన్నారు. మదర్స్ కమిటీ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ యశోదమ్మ, కోకన్వీనర్ మరియమ్మ, కిశోర బాలికల లీడర్స్ పాల్గొన్నారు.

గట్టులో..

గట్టు, మార్చి 8 : మండలంలోని మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాచర్లలో తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతు కూలీలను సన్మానించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. గట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలను సన్మానించారు. కార్యక్రమాల్లో జిల్లా మహిళా ప్రధానకార్యదర్శి లావణ్య, కేవీపీఎస్ కర్రెప్ప, గట్టు మారెన్న, ఆంజనేయులు పాల్గొన్నారు.

అలంపూర్‌లో..

అలంపూర్, మార్చి 8 : సమాజంలో మహిళ సమానత్వ సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని సమ సమాజసేవా ట్రస్టుకోశాధికారి ఏమేలమ్మ అభిప్రాయపడ్డారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో మహిళోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ట్రస్టు ప్రధాన కార్యదర్శి నాగరాజు, వెంకట్రామయ్యశెట్టి, రమేశ్, మద్దిలేటి పాల్గొన్నారు.

గోపాల్‌పేటలో..

గోపాల్ పేట, మార్చి 8 : మండల కేంద్రంలోని కేజీబీటీ పబ్లిక్‌స్కూల్‌లో శనివారం మహిళా దినోత్సవాన్ని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజేశ్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు శాలువాతో సన్మానించారు.

అమరచింతలో..

అమరచింత, మార్చి 8 : అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకులను శనివారం ఆత్మకూర్, అమరచింత మండలాల్లో అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ శశిధర్ ఆర్పీలను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. మండలంలోని ఈర్లదిన్నెలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న ఎండీపీవో శ్రీనివాసులు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సంఘాల సభ్యులను సన్మానించారు.

గద్వాల : విద్యార్థునులతో కలిసి కేక్‌కట్ చేస్తున్న బాసు శ్యామల

అయిజ రూరల్ : బింగిదొడ్డిలో మహిళలను సన్మానిస్తున్న నాయకులు

వనపర్తి టౌన్ : వనపర్తిలో మాట్లాడుతున్న ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నాయకులు

బాధితులకు రీఫండ్ అందజేత

గద్వాల అర్బన్, మార్చి 8 : సైబర్‌క్రైంకు గురై రూ.1,05,558 డబ్బులు పోగొట్టుకున్న బాధితులకు నగదు రీఫండ్ ఆర్డర్ కాపీలను శనివారం అందజేశారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ సత్తయ్య వివరిస్తూ.. అయిజ-3, ధరూర్-2, శాంతినగర్-1, రాజోలి-1, అలంపూర్-1, మల్దకల్-1, గద్వాల రూరల్-1 తదితర పోలీస్‌స్టేషన్‌లో సైబర్‌క్రైంలో డబ్బులు పోగొట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో శనివారం జిల్లా కోర్టులో పోగొట్టుకున్న బాధితులకు రూ.1,05,558లు సంబంధిత రీఫండ్ ఆర్డర్ కాపీలను బాధితులకు అందజేసినట్లు తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే తక్షణమే 1930 కాల్ చేసి సంప్రదించాలని లేని పక్షంలో సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్, మల్దకల్ ఎస్సై నందికర్, అయిజ ఎస్సై శ్రీనివాస్ ఉన్నారు.

వాటర్ హీటర్‌షాక్‌తో విద్యార్థి మృతి

మల్దకల్, మార్చి 8 : ఇంట్లో ఉన్న వాటర్ హీటర్‌లో చేయి పెట్టి, ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై విద్యార్థి మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. మండలంలోని ఉలిగెల్లికి చెందిన కురువ నాగేంద్ర కుమారుడు అయిన కురువ పవన్‌కుమార్(8) విద్యార్థి శనివారం నీళ్లు వేడి చేయుటకు బకెట్‌లో పెట్టిన వాటర్ హీటర్ గమనించకుండ చేయి పెట్టడంతో షాక్‌కు గురయ్యాడు. వెంటనే ప్రభుత్వ దవాఖానకు తరలించగా అప్పటికే వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఖిల్లా ఘణపురం, మార్చి 8 : అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్న ఘటన మండలంలోని సోలీపూర్‌లో శనివారం చోటు చేసుకున్నది. ఎస్సై సురేశ్‌గౌడ్ కథనం మేరకు మండలంలోని సోలీపూర్ గ్రామానికి చెందిన తినేటి సాయికుమార్‌రెడ్డి రేషన్‌కార్డు లబ్ధిదారుల నుంచి అక్రమంగా బియ్యం కొను గోటు చేస్తున్నారనే సమాచారం మేరకు డిప్యూటీ తాసీల్దార్ పరమేశ్ పోలీస్ సిబ్బంది, జిల్లా సివిల్ సప్లయ్ శాఖ సాయంతో గ్రామానికి చేరు కొని రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. ఈ దాడిలో 85 ప్లాస్టిక్ బస్తాల్లో నిల్వ చేసిన 34 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యాన్ని వనపర్తి స్టాల్ పాయింట్‌కు తరలించి భద్రపరిచినట్లు డిప్యూటీ తాసీల్దార్ పరమేశ్ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

ఆర్థిక సాయం అందజేత

పాన్‌గల్, మార్చి 8 : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 1994-95 విద్యా సంవత్సరంలో టెన్త్‌క్లాస్ చదువుకున్న శ్రీనివాసులుకు శనివారం అతని స్నేహితులు కలిసి మొత్తం రూ.70వేలు ఆర్థిక సహాయం అందజేశారు. శ్రీనివాసులు భార్య ఆపరేషన్ నిమిత్తం టెన్త్ క్లాస్ స్నేహితులు రూ.70వేలు పోగు చేసి అతని ఇంటికి వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో రమేశ్, శ్యామ్‌గౌడ్, కురుమన్న, అనిత, సంధ్య, సుధ ఉన్నారు.

జాతీయ లోక్‌అదాలత్ గొప్ప అవకాశం

- 6,266 కేసులు పరిష్కారం
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

మాట్లాడుతున్న ప్రధాన న్యాయమూర్తి సునీత

వనపర్తి టౌన్, మార్చి 8 : ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశమని వనపర్తి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి సునీత అన్నారు. శనివారం జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ ప్రారంభించిన న్యాయమూర్తి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను, వివాదాలను పరిష్కరించుకోవచ్చన్నారు. లోక్ అదాలత్ ద్వారా కోర్టులకు వెచ్చించే సమయాన్ని ఆదా చేసుకోవడమే కాకుండా, కోర్టు ఫీజు కూడా వాపస్ పొందవచ్చని చెప్పారు. ఏదైనా కేసు ఒక సారి లోక్‌అదాలత్ పరిష్కారం అయ్యిందంటే అది శాశ్వతంగా పరిష్కారమైనట్లేనని అన్నారు. శనివారం జరిగిన జాతీయ లోక్‌అదాలత్‌లో ఏడు బెంచ్‌ల ద్వారా 6,266 కేసులను పరిష్కరించినట్లు న్యాయమూర్తి చెప్పారు. వాటిలో 2,663 క్రిమినల్ కేసులు కాగా, 8 సివిల్ కేసులు, 3595 ప్రీలిటిగేషన్ కేసులు ఉన్నట్లు చెప్పారు. లోక్ అదాలత్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రజిని, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి కవిత, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్‌జడ్జి రవికుమార్, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి జానకి, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీలత, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో మహిళలే ముందున్నారు

- డీఈవో అబ్దుల్ గని

డీఈవో అబ్దుల్ గనిని సన్మానిస్తున్న సరస్వతి పాఠశాల టీచర్స్

ఎర్రవల్లి చౌరస్తా, మార్చి 8 : సమాజంలో అన్ని రంగాల్లో మహిళాలు ముందున్నారని డీఈవో అబ్దుల్‌గనీ అన్నారు. శనివారం ఎర్రవల్లి చౌరస్తా మండలంలోని సరస్వతి పాఠశాలను డీఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీను డీఈవోను శాలువాతో, పూలబొకేతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం డీఈవో మాట్లాడుతూ మొదట మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షాలు తెలిపారు. కొన్ని సంవత్సరాల కిందట ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల్లో పురుషులు మాత్రమే అధికంగా ఉండేవారు, కాని ప్రస్తుతం అన్ని రంగాల్లో మహిళలే ముందున్నారు అనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదాన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

పారిశుధ్య కార్మికులు, ఆశ కార్యకర్తలకు దుస్తుల పంపిణీ

దుస్తులు పంపిణీ చేస్తున్న మాస్టర్ మధుకుమార్

అయిజ, మార్చి 8 : మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులు, ఆశ కార్యకర్తలకు తైక్వాండో మాస్టర్ మధుకుమార్ దుస్తులను పంపిణీ చేశారు. శనివారం ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని నర్సింహకాలనీలో పారిశుధ్య పనులు చేపడుతున్న కార్మికులు, ఆశ కార్యకర్తలకు అందజేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మధుకుమార్ కోరారు. మహిళలు పట్టుదలతో కృషి చేసి ఎదగాలన్నారు. అంతకు ముందు కార్మికులతో కలిసి ఆయన కేక్‌కట్ చేశారు. అలాగే రిటైర్డ్ ఎంఈవో మేరమ్మ ఆధ్వర్యంలో కేక్ కోసి, సంబురాలు చేసుకున్నారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అయిజ, మార్చి 8 : అయిజ పట్టణంలో 33/11 కేవీ ఐపీడీఎస్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాలకు ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ నరేందర్ శనివారం ప్రకటనలో తెలిపారు. టౌన్ పరిధిలోని 33/11 కేవీ ఐపీడీఎస్ విద్యుత్ సబ్ స్టేషన్‌లో కొత్త ఫీడర్ (టౌన్ -3) ఏర్పాటు చేయనున్నట్లు ఏఈ నరేందర్ పేర్కొన్నారు. దీంతో ఆదివారం ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు టౌన్ - 2, బీ. తిమ్మాపూర్ ఫీడర్లపై ఎల్‌సీ తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. విద్యుత్ విని యోగదారులు, రైతులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

గుడిసె దగ్ధం

- రూ.2లక్షలు నష్టం

పెద్దమందడి, మార్చి 8 : ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో పూరి గుడిసె దగ్ధమైన ఘటన మండలంల